క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సూర్యాపేట : పట్టణంలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగిస్తున్న కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సూర్యాపేట టౌన్ 1 విద్యుత్ ఏఈ సురేష్ మంగళవారం తెలిపారు. పట్టణంలోని జమ్మిగడ్డ హౌసింగ్ బోర్డు, శ్రీనివాస కాలనీ, రాజారాం కాలేజీ, చర్చి కాంపౌండ్ ఏరియా, మెట్రో హాస్పిటల్, శ్రీనగర్ కాలనీ, ఖమ్మం రోడ్డుల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

నూతనకల్ : తాళ్లసింగారం ఫీడర్ పరిధిలోని గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్ కో ఏఈ ప్రణయ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఘనంగా దీపోత్సవం



దీపాలను వెలిగిస్తున్న భక్తులు

అర్వపల్లి: కార్తీకమాస వేడుకల్లో భాగంగా మంగళవారం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఉసిరికాయలతో దీపాలను వెలిగించారు. దేవాలయం ఎదుట ధ్వజస్తంభం వద్ద ఆకాశదీపం వెలిగించారు. నక్షత్రహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి వ్రతం

సూర్యాపేట : మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి ఎరకేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం ఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. వేడుకలో పట్టణ, పరిసర గ్రామ భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎరకేశ్వర, నామేశ్వర స్వామికి రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల సైదులు, కార్యక్రమ సహకార దాత చేపూరి వేణుగోపాలరావు, భక్తులు అబ్బూరి వినోద్, కోట సతీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న మహిళలు

చివ్వెంల : మండల పరిధిలోని మోదిన్‌పురం గ్రామంలో మంగళవారం బొడ్రాయి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాల్లో నైవేద్యం వండుకుని గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నంద్యాల జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ రమేష్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనుగోళ్లలో జాప్యం వద్దు

నాగారం : ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని మాజీ ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. రైతులు ఐకేపీల్లో ధాన్యం పోసి 20 రోజులు గడిచినా కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదన్నారు. తేమశాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. ఐకేపీల్లో ధాన్యం కాంటాలు వేగవంతమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

నూతనకల్ : ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఆర్‌డీఓ అప్పారావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళా శక్తి పథకంపై సెర్ప్, ఉపాధి హామీ సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సమభావన సంఘాల్లో పనిచేస్తున్న ప్రతి మహిళకు ప్రభుత్వం ద్వారా చేకూరే లబ్ధిని వివరించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, ఎంపీఓ శశికళ, ఏపీఎం కమలాకర్, ఏపీఓ శ్రీరాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ అప్పారావు

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు



మద్దిరాల : ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్



నూతనకల్‌లోని గోదాములో గన్నీ బ్యాగులను పరిశీలిస్తున్న కలెక్టర్

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర సర్వే పరిశీలన



తుంగతుర్తి : వెలుగుపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

తుంగతుర్తి : రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం వెలుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. ఐకేపీల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం వెలుగుపల్లి జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో పాఠాలను చదివించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే గ్రామంలో జరుగుతున్న సమగ్ర కులగణన సర్వేను పరిశీలించారు. సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని అన్నారు. సర్వేకు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషుకుమార్, ఏపీఎం కొమ్ము రాంబాబు, ఎంఈఓ బోయిని లింగయ్య, సీసీ గడ్డం యాదగిరి, ఎన్యుమరేటర్ అమృత, ఐకేపీ నిర్వాహకులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

మద్దిరాల : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం రెడ్డిగూడెం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. సన్న రకం ధాన్యం అమ్మిన ప్రతి రైతుకు బోనస్ రూ.500 తప్పకుండా వస్తుందని, ఎలాంటి అపోహలు వద్దని తెలిపారు. అనంతరం గ్రామాల్లో నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ అప్పారావు, ఆర్డీఓ వేణుమాధవ్, మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఏపీఎం మైసయ్య, ఏఈఓలు అనూష, మనోహర్, సీసీ నాగార్జున్‌రెడ్డి, లక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

నూతనకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం నూతనకల్‌లోని గిడ్డంగుల కేంద్రంలో నిల్వ ఉన్న గన్నీ బ్యాగులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత తదితరులు పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ అధికారులు

నూతనకల్ : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ తెలిపారు. మంగళవారం నూతనకల్ మండల కేంద్రంలోని శంభులింగేశ్వరస్వామి దేవాలయం ఎదుట ప్రత్యేక బస్సు సర్వీస్‌ల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమరారామం, సోమారామం, క్షీరారామం, ద్రాక్షారామం, కుమారారామం శివక్షేత్రాలను సందర్శించే భక్తులకు సూర్యాపేట డిపో నుంచి డీలక్స్ బస్సులను 3, 10, 17, 24వ తేదీల్లో నడపనున్నట్లు ఆయన తెలిపారు. పంచారామ క్షేత్రాల దర్శనం కోసం వెళ్లాల్సిన భక్తులు సెల్ : 9951613278, 7382836177, 7382835305 నంబర్లకు ఫోన్ చేసి సీట్లు బుకింగ్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చురుకంటి చంద్రారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, మాజీ ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, డిపో అసిస్టెంట్ మేనేజర్ సైదులు, ఆర్‌వీ సింగ్, యాస శంకర్‌రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

చివ్వెంల : పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. మండలాల్లో 35 పోలింగ్ కేంద్రాల్లో నూతనంగా కమిటీలు ఏర్పాటు చేయుటకు 5 శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు తెలిపారు. ఈ నెల 20 నుంచి 25 వరకు బూత్ కమిటీలను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం ద్వారానే అధికారంలోకి వస్తుందన్నారు. బూత్ కమిటీ ఎన్నికల అనంతరం మండల, జిల్లా కమిటీల ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, పార్టీ మండల అధ్యక్షుడు వెన్న శశిధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నర్సింహ, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ మల్సూర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ టీచర్స్ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



అధ్యక్షుడు కలింగంను సన్మానిస్తున్న సభ్యులు

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీని మంగళవారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పిల్లలమర్రి కలింగం, ప్రధాన కార్యదర్శిగా బొమ్మకంటి ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షులుగా గైగోళ్ల మహేష్ యాదవ్, వీరమళ్ల రాము, దరావత్ రవీందర్ నాయక్, శెట్టి రాజశేఖర్, సయుక్త కార్యదర్శిగా వెంకట్ కంచి, కోశాధికారిగా బొడ్డు బాలకృష్ణ, కార్యదర్శులుగా కట్కూరి లక్ష్మణ్, రాంపెల్లి రాంబాబు, గౌరవ సలహాదారుడిగా బచ్చలకూరి జానయ్యతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బొస్కూరి కుమార్ నూతన కమిటీ సభ్యులకు నియామకపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజినాయక్, రాష్ట్ర ఉపాధ్యకుడు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

29న సూర్యాపేటలో సీపీఎం బహిరంగ సభ



భానుపురి : కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్‌లో..

భానుపురి : ఈ నెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో జరిగే సీపీఎం జిల్లా మహాసభకు వేలాదిగా తరలిరావాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎల్గూరి గోవింద్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో మహాసభల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నవంబర్ 29న గాంధీ పార్కులో వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందన్నారు. 12 సంవత్సరాల తరువాత సూర్యాపేట పట్టణంలో సీపీఎం జిల్లా మహాసభలు జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, షేక్ జహంగీర్, వట్టె ఎర్రయ్య, అర్వపల్లి లింగయ్య, పిల్లల సతీష్, కప్పల సత్యం, గౌస్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

ఆత్మకూర్ (ఎస్) : ఈ నెల 29న సూర్యాపేటలో జరిగే సీపీఎం జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు దండ వెంకటరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, బెల్లంకొండ చక్రయ్య, యాతాకుల మల్లయ్య, గంపల ఎల్లయ్య, బొప్పని కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



మంచినీటి ట్యాంకును ప్రారంభిస్తున్న రేఖ



మంత్రిని కలిసిన రేఖ దంపతులు

అర్వపల్లి : రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ బోయలపల్లి రేఖ చెప్పారు. అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించుటకై రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల బోరు వేయించారు. అనంతరం మోటారు, పైపు లైన్లు ఏర్పాటు చేసి, ట్యాంకు నిర్మాణం చేపట్టారు. అయితే మంగళవారం రేఖ తన జన్మదినం సందర్భంగా మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. అలాగే భక్తుల కోసం ఆర్వో ప్లాంటును కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అడివెంల గ్రామంలో 1000మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, ఎర్ర అనుదీప్, లింగంపల్లి విజయ్, కుంభం వెంకటేశ్వర్లు, కోటిప్రసాద్, మాధవ్, సతీష్, గణేష్, శేఖర్, సాయి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వెంకట్‌రెడ్డి

రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి బోయలపల్లి రేఖ మంగళవారం తన జన్మదినం సందర్భంగా తన భర్త, సంగీత దర్శకుడు అగస్త్యతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి ఆమెను సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌ను తొలగించాలని ఫిర్యాదు



గురుకుల పాఠశాలలో విచారణ అధికారికి ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి తండ్రి భాస్కర్

తుంగతుర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే భోజనంలో పురుగులు, రాళ్లు వస్తున్నాయని 7వ తరగతి విద్యార్థి గుగులోతు యువరాజ్ ఈ నెల 9న (శనివారం) పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సతీష్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆగ్రహించిన ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సతీష్ నీకు ఏం పని లేదా, ఎప్పుడు అన్నంలో పురుగులు వస్తున్నాయని చెబుతున్నావు అని ఆ విద్యార్థి చెంపలపై కొట్టాడు. దీంతో విద్యార్థి ఈ విషయాన్ని అతడి తండ్రి భాస్కర్‌కు తెలుపగా.. అతడు పాఠశాలకు వచ్చి తన కుమారుడు ఏమి తప్పు చేస్తే కొట్టావని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సతీష్‌ను ప్రశ్నించాడు. అయితే అతడి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థి సోమవారం ఉన్నతాధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం పత్రికల్లో కూడా రావడంతో రామన్నపేట గురుకుల పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ రాజును ఉన్నతాధికారులు మంగళవారం తుంగతుర్తిలోని గురుకుల పాఠశాలకు విచారణ చేయడానికి పంపారు. ఈ సందర్భంగా విచారణ అధికారి రాజు తుంగతుర్తి పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. నాణ్యమైన భోజనం పెట్టడంలేదని, అడిగితే ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ తమను కొడుతున్నాడని విద్యార్థులు ఆయనకు తెలిపారు. వెంటనే ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌ను తొలగించాలని విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు సైతం లిఖిత పూర్వంగా అధికారికి ఫిర్యాదు చేశారు. అలాగే విద్యార్థి యువరాజ్ తండ్రి కూడా అధికారికి వినతిపత్రాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా విచారణ అధికారి మాట్లాడుతూ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని తెలిపారు.

కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



తిరుమలగిరి : జలాల్‌పురంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ లాజర్



పెన్‌పహాడ్ : మహ్మదాపురంలో సర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి ప్రసాద్



తుంగతుర్తిలో సర్వేను పరిశీలిస్తున్న ఎంఈఓ బోయిని లింగయ్య

తిరుమలగిరి : ఎన్యుమరేటర్లు తప్పులు లేకుండా సమగ్ర కుటుంబ సర్వే చేయాలని ఎంపీడీఓ లాజర్ కోరారు. మంగళవారం జలాల్‌పురంలో జరుగుతున్న సర్వే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటి యజమానులు కూడా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు సోమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : గ్రామాల్లో సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మహ్మదాపురం, లాల్‌సింగ్‌తండా గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు అధికారులకు సహకరించి సమాచారం అందించాలన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలు, ఏపీఎం అజయ్‌నాయక్, అధికారులు పాల్గొన్నారు.

అర్వపల్లి : సర్వేలో ఎన్యుమరేటర్లు సమగ్ర వివరాలను నమోదు చేయాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంఈఓ బాలునాయక్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని కోమటిపల్లి, కోడూరు, తిమ్మాపురంతోపాటు వివిధ గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జలందర్‌రావు, ప్రసన్న, వెంకట్‌రెడ్డి, ఉపేందర్, హరిస్వరూప్, సైదిరెడ్డి, నగేష్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా నమోదు చేయాలి

తుంగతుర్తి : సర్వేలో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ఎన్యుమరేటర్లు పనిచేయాలని సూపర్‌వైజర్, ఎంఈఓ బోయిని లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించి మాట్లాడారు. గడువులోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ చిత్తలూరి శ్రీరాములు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

నూతనకల్ : సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ వేణుమాధవ్, డీఆర్‌డీఓ అప్పారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమావళి ప్రకారం ప్రజల నుంచి వివరాలను సేకరించి పొందుపర్చాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేపట్టాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, ఆర్‌ఐ హసన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



మద్దిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

మద్దిరాల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) కోటాచలం మంగళవారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలో పలు రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహిళలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవలపై సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి అమూల్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

అర్వపల్లి : వేల్పుచర్ల గ్రామంలో మంగళవారం ఎన్‌డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు. నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వజ్జె రవి, నిర్వాహకుడు గైగుళ్ల శ్రీకాంత్, గ్రామస్తులు అక్కెనపల్లి రమేష్, ఖమ్మంపాటి సైదులు, రాంబాబు, గైగుళ్ల యాదగిరి, శ్రీధర్, కె.మనోజ్, జి.మహేష్, బాలకృష్ణ, పి.ఏకస్వామి, లతీఫ్ పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలి

తిరుమలగిరి : కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని మండల ప్రత్యేక అధికారి నర్సింహారావు కోరారు. మంగళవారం తొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. దళారులకు ధాన్యాన్ని అమ్మి నష్టపోవద్దని కోరారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఏఈఓ వెంకట్‌రెడ్డి, సీసీ ఇద్దయ్య, తదితరులు ఉన్నారు.

జనవరి 5నుంచి విశారదన్ మహాపాదయాత్ర

నాగారం : బహుజనులకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అనే ఐదు అంశాల సాధన కోసం జనవరి 5 నుంచి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ రాష్ట్ర వ్యాప్తంగా మహా పాదయాత్ర చేపట్టనున్నారని పార్టీ మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జనవరి 5వ తేదీ నుంచి 15వేల కిలోమీటర్ల మహాపాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు డి.విజయరామరాజు మహారాజ్, చిప్పలపల్లి సందీప్, మందుల సాయి పాల్గొన్నారు.

కమ్మేసిన చెట్లు.. ప్రయాణికుల పాట్లు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాల ప్రధాన, లింక్ రోడ్లు కంపచెట్లతో అల్లుకపోయాయి. దీంతో ఆయా గ్రామాల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని తుంగగూడెం, కాసర్లపహాడ్-కొమ్మాల, అర్వపల్లి-కొత్తగూడెం, తిమ్మాపురం-సంగెం ప్రధాన రహదారులతోపాటు వివిధ గ్రామాల లింక్ రోడ్లు రెండువైపులా కంపచెట్లతో నిండిపోయాయి. ఈ అల్లుకపోయిన చెట్లను తొలగించి, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



కొత్తగూడెం రోడ్డును ఇరువైపులా కమ్మేసిన చెట్లు



కాసర్లపహాడ్-కొమ్మాల రోడ్డులో ఇలా..



తిమ్మాపురం-సంగెం రోడ్డులో..

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

అర్వపల్లి : పశువులకు ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని నాణ్యతండాలో మంగళవారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నల్ల, తెల్ల పశువులకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ కేఎస్ఎస్. పద్మ, ఓఎస్ మధుసూదన్, యాకయ్య, గోపాలమిత్రలు ఆల్దాస్ లింగయ్య, అర్జున్, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి భక్తుల విరాళం

నాగారం : నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామికి గ్రామానికి చెందిన అంబటి వీరస్వామి-రాజమ్మ దంపతులు మంగళవారం రూ.50వేల విలువగల ఇత్తడి కవచధారణను విరాళంగా బహూకరించారు. అలాగే శివాలయంలోని శివలింగానికి నాగ కవచం అందజేశారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాశీ లక్ష్మణశర్మ, భక్తులు, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.